https://teluguislam.net



# దేవుని సిఫారసు

## (అంటే దైవకృప)

**82 వ అంశం :** దైవప్రవక్తలు, దైవదూతలు, విశ్వాసులందరూ సిఫారసు చేసిన తర్వాత చివర్లో దేవుడు తన ప్రత్యేక కృపతో జీవితాంతం ఒక్క మంచి పని అయినా చేయని ఏకదైవారాధకుల్ని కూడా నరకం నుండి వెలికి తీసి స్వర్గానికి పంపుతాడు.

**83 వ అంశం :** స్వర్గవాసులు అలాంటివారిని ఉతఖావుర్రహ్మాన్ (రహ్మాన్ చేత విడిపించబడినవారు) అనే పేరుతో పిలుస్తారు.

عَنْ اَبِیْ سَعِیْدِ نِ الْخُدْرِیِّ رَضِیَ ا للهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ ا للهِ ﷺ (( فَيَشْفَعُ النَّبِيُّوْنَ وَالْمَلاَئِكَةُ وَالْمُؤْمِنُوْنَ . فَيَقُوْلُ الْجَبَّارُ بَقِيَتْ شَفَاعَتِىْ ، فَيَقْبِضُ قَبْضَةً مِنَ النَّارِ فَيُخْرِجُ أَقْوَامًا قَدِ امْتُحِشُوْا ، فَيُلْقَوْنَ فِىْ نَهَرٍ بِأَفْوَاهِ الْجَنَّةِ يُقَالُ لَهُ مَاءُ الْحَيَاةِ ، فَيَنْبُتُوْنَ فِىْ حَافَتَيْهِ كَمَا تَنْبُتُ الْحَبَّةُ فِىْ حَمِيْلِ السَّيْلِ قَدْ رَأَيْتُمُوْهَا إِلَى جَانِبِ الصَّخْرَةِ إِلَى جَانِبِ الشَّجَرَةِ ، فَمَا كَانَ إِلَى الشَّمْسِ مِنْهَا كَانَ أَخْضَرَ، وَ مَا كَانَ مِنْهَا إِلَى الظِّلِّ كَانَ أَبْيَضَ . فَيَخْرُجُوْنَ كَأَنَّهُمُ اللُّؤْلُؤُ، فَيُجْعَلُ فِىْ رِقَابِهِمُ الْخَوَاتِيْمُ فَيَدْخُلُوْنَ الْجَنَّةَ ، فَيَقُوْلُ اَهْلُ الْجَنَّةِ هٰؤُلاَءِ عُتَقَاءُ الرَّحْمٰنِ اَدْخَلَهُمُ الْجَنَّةَ بِغَيْرِ عَمَلٍ عَمِلُوْهُ وَ لاَ خَيْرٍ قَدَّمُوْهُ ، فَيُقَالُ لَهُمْ لَكُمْ مَا رَأَيْتُمْ وَ مِثْلُهُ مَعَهُ .)) مُتَّفَقٌ عَلَيْهِ

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవప్రవక్తలు, దైవదూతలు, విశ్వాసులు అందరూ సిఫారసు చేసిన తర్వాత చివర్లో దేవుడు 'ఇక నా సిఫారసు మాత్రమే మిగిలి ఉంది" అని అంటాడు. ఆ తర్వాత ఆయన నరకం నుండి ఓ గుప్పెడు మందిని బయటికి తీస్తాడు. వారు అప్పటికే బాగా కాలిపోయి బొగ్గుగా మారిపోతారు. వారిని తీసి స్వర్గం అంచున ఉండే ఒక సెలయేరులో వేస్తారు. అందులోని నీటిని "జీవ జలం" అని అంటారు. ఆ సెలయేరులో పడగానే, కసువు దిబ్బల్లోని విత్తనాలు మొలకెత్తి పచ్చగా తయారైనట్లు వారు నూతన శక్తి సౌందర్యాలతో నవనవలాడుతూ లేస్తారు.

మీరు చూసే ఉంటారు. ఈ విత్తనాలు చెట్ల ప్రక్కనో, రాళ్ళ ప్రక్కనో మొలకెత్తుతాయి. అలా మొలకెత్తే మొక్కల్లో ఎండతగిలే మొక్కలు పచ్చగా ఉంటాయి. ఎండ తగలకుండా నీడ పడే మొక్కలు పాలిపోతాయి. వారు సెలయేరు నుండి ముత్యాల్లా మెరిసి పోతూ బయటికి వస్తారు. కాకపోతే వారి మెడల మీద ఒక మచ్చ ఉండిపోతుంది.

https://teluguislam.net



ఆ తర్వాత వారు స్వర్గంలో ప్రవేశిస్తారు. స్వర్గవాసులు వారిని చూసి "ఉతఖావుర్రహ్మాన్ (కరుణామయుని చేత విడిపించబడినవారు)" అని పిలుస్తారు. వారు ఎలాంటి పుణ్యకార్యాలు చేయకపోయినా దేవుడు వారికి విముక్తి కలిగిస్తాడు. అలా స్వర్గంలో ప్రవేశించిన వారిని ఉద్దేశ్యించి, దేవుడు "మీరిక్కడ చూస్తున్న (స్వర్గ) సంపదంతా మీదే; అంతేకాదు ఇంకా అంత (సంపద) కూడా అదనంగా మీకు లభిస్తుంది" అని అంటాడు. (బుఖారీ-ముస్లిం)[1]

عَنْ اَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ فِيْ حَدِيْثِ الشَّفَاعَةِ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ ثُمَّ أَعُوْدُ الرَّابِعَةَ فَأَحْمَدُهُ بِتِلْكَ الْمَحَامِدِ، ثُمَّ أَخِرُّ لَهُ سَاجِدًا ، فَيَقَالُ يَا مُحَمَّدُ ﷺ ! ارْفَعْ رَأْسَكَ ، وَ قُلْ يُسْمَع ، وَ سَلْ تُعْطَهْ ، وَاشْفَعْ تُشَفَّعْ ، فَأَقُوْلُ يَا رَبِّ !ائْذَنْ لِيْ فِيْمَنْ قَالَ لاَ إِلَهَ إِلاَّ اللهُ ، فَيَقُوْلُ وَ عِزَّتِيْ وَ جَلاَلِيْ وَ كِبْرِيَائِيْ وَ عَظْمَتِيْ لَأُخْرِجَنَّ مِنْهَا مَنْ قَالَ لاَ إِلَهَ إِلاَّ اللهُ.)) مُتَّفَقٌ عَلَيْهِ

హజ్రత్ అనస్(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) సిఫారసుకు సంబంధించిన హదీసులో ఈ విధంగా ప్రవచించారు: నేను నాల్గవ సారి నా ప్రభువు దగ్గరికి వెళ్ళి ఇదివరకటిలాగే కొన్ని వచనాలతో స్తోత్రం చేస్తూ దేవుని సన్నిధిలో సాష్టాంగపడతాను.

దేవుడు "ముహమ్మద్ తలపైకెత్తు. చెప్పు, నీ మొర ఆలకించ బడుతుంది. అడుగు, నీ కోరిక తీర్చబడుతుంది. సిఫారసు చెయ్యి, నీ సిఫారసు ఆమోదించ బడుతుంది" అని అంటాడు. నేను "ప్రభూ! అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడని పలికినవారి కోసం సిఫారసు చేయటానికి నన్ను అనుమతించు" అని అంటాను. అప్పుడు దేవుడు "నా గౌరవౌన్నత్యాలు సాక్ష్యం! అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దేవుడు లేడని పలికిన ప్రతి మనిషినీ నేను నరకం నుండి విముక్తం చేస్తాను" అని అంటాడు. (బుఖారీ-ముస్లిం)[2]

**84 వ అంశం:** నరకం నుండి బయటపడే ప్రతి నలుగురిలో దైవకారుణ్యం పట్ల ఆశాభావంతో ఉన్న ఒక వ్యక్తి నరకం నుండి విముక్తినొంది స్వర్గానికి వెళ్తాడు.

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ ((يُخْرَجُ مِنْ النَّارِ أَرْبَعَةٌ فَيُعْرَضُونَ عَلَى اللَّهِ فَيَلْتَفِتُ أَحَدُهُمْ فَيَقُولُ أَيْ رَبِّ إِذَا أَخْرَجْتَنِي مِنْهَا فَلَا تُعِدْنِي فِيهَا فَيُنْجِيهِ اللَّهُ مِنْهَا.)) رَوَاهُ مُسْلِمٌ (1)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నరకం నుండి నలుగుర్ని వెలికితీసి దైవ సన్నిధిలో ప్రవేశపెట్టడం జరుగుతుంది. (వారిని తిరిగి నరకంలో పడవేయండని ఆజ్ఞాపించబడినప్పుడు) వారిలో ఒకడు వెనక్కి తిరిగి, "ప్రభూ! ఒకసారి నువ్వు నన్ను నరకం నుండి బయటికి తీసిన మీదట తిరిగి నన్ను అక్కడికి పంపకు" అని విన్నవించుకుంటాడు. దేవుడు అతని విన్నపాన్ని మన్నించి అతనికి నరకం నుండి విముక్తిని ప్రసాదించి (స్వర్గానికి పంపుతాడు). (ముస్లిం)[3]

---

*1) అల్లూలు వల్ మర్జాన్, మొదటి సంపుటి 115వ హదీసు*

*2) అల్లూలు వల్ మర్జాన్, మొదటి సంపుటి 119వ హదీసు 3) సహీహ్ ముస్లిం కితాబుల్ ఈమాన్*